# శోభకోట గ్రామంలో సంప్రదాయ వైభవంతో 7 రోజుల సంక్రాంతి సంబరాలు

**గంగ గుడి మొక్కుల నుంచి గొట్టి పండగ వరకు**
**గ్రామీణ సంస్కృతికి అద్దం పట్టిన ఉత్సవాలు**

**సామాన్యుడి అస్త్రం అల్లూరి :** అల్లూరి సీతారామరాజు జిల్లా, శోభకోట గ్రామంలో మకర సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని ఏడు రోజుల పాటు సంప్రదాయ బద్ధంగా ఘనంగా సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. తరతరాలుగా వస్తున్న ఆచారాలు, సంప్రదాయాలకు జీవం పోస్తూ గ్రామమంతా పండుగ వాతావరణంతో కళకళలాడింది. సంబరాలకు ఆరంభంగా గంగ గుడి మొక్కులు నిర్వహించారు. గ్రామ ప్రజలు కుటుంబ సమేతంగా గంగదేవికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించగా, ఆలయ ప్రాంగణం భక్తిశ్రద్ధలతో మార్మోగింది. అనంతరం బోగి పండుగ సందర్భంగా ఇళ్ల ముందు మంటలు వెలిగించి పాతవి విడిచిపెట్టి కొత్త ఆశలతో కొత్త సంవత్సరానికి స్వాగతం పలికారు. సంక్రాంతి రోజున పల్లె వాతావరణం సంపూర్ణ పండుగ శోభను సంతరించుకుంది. ఇళ్ల ముందు రంగురంగుల ముగ్గులు, హరిదాసుల కీర్తనలు, గంగిరెద్దుల సందడి గ్రామాన్ని సందడి చేశాయి. పంట పండించిన రైతులు సూర్యదేవునికి కృతజ్ఞతలు తెలుపుతూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. కనుమ పండుగ రోజున పశుసంపదకు ప్రాధాన్యతనిస్తూ గోపూజలు, ఎద్దుల అలంకరణలు చేపట్టారు. గ్రామీణ జీవన విధానాన్ని ప్రతిబింబించేలా పశువుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ముక్కనుము సందర్భంగా సంప్రదాయ వంటకాలతో గ్రామస్తులు ఆనందంగా వేడుకలు జరుపుకున్నారు. ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన ఆయుధాల ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. గ్రామ రక్షణ, సంప్రదాయ యుద్ధ కళలను గుర్తు చేసే విధంగా ఆయుధాలను ప్రదర్శించడంతో యువతలో ఉత్సాహం వెల్లివిరిసింది. చివరి రోజున గొట్టి పండగ నిర్వహించి ఏడు రోజుల సంక్రాంతి సంబరాలకు ఘన ముగింపు పలికారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ, ఇలాంటి సంప్రదాయ పండుగలు గ్రామీణ సంస్కృతి, ఐక్యతను



కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. యువత సంప్రదాయాలను కొనసాగిస్తూ పండుగల ప్రాముఖ్యతను తరతరాలకు అందించాలన్నారు. శోభకోట గ్రామంలో నిర్వహించిన ఈ 7 రోజుల సంక్రాంతి సంబరాలు గ్రామీణ జీవన శైలి, సంప్రదాయాలకు అద్దం పట్టిన వేడుకలుగా నిలిచి, ప్రతి ఒక్కరి మనసులో పండుగ ఆనందాన్ని నింపాయి.

# మున్సిపల్ వద్దు గ్రామపంచాయతీలే ముద్దు

**మునిసిపల్ లో విలీనం చేస్తే హక్కులు కోల్పోతాం**
**సమస్యలు పరిష్కరించే దాకా పోరాడుతాం**
**ప్రభుత్వం సహకరించకపోతే ఓటుతో నిరసన వ్యక్తం చేస్తాం**
**విలేకరుల సమావేశంలో మల్లన్న సాగర్ పునరావాస గ్రామాల ప్రజలు**

**సామాన్యుడి అస్త్రం గజ్వేల్ :** మల్లన్న సాగర్ పునరావాస గ్రామాలను మునిసిపల్ లో విలీనం చేయొద్దని గ్రామపంచాయతీలు గానే కొనసాగించాలని మల్లన్న సాగర్ పునరావాస గ్రామాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు కోరారు. శనివారం వారు విలేకరులతో మాట్లాడుతూ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలో మల్లన్న సాగర్ పునరావాస గ్రామాలను చేర్చడం వల్ల గ్రామాలన్ని పునరావాస హక్కులను కోల్పోతామన్నారు. గత ప్రభుత్వం 2019 ఎన్నికలలో గ్రామాలను ఖాళీ చేసి అన్యాయం చేస్తే,ఇప్పుడు మున్సిపాలిటీలో చేర్చి మరోసారి పునరావాస గ్రామాలు అన్యాయానికి గురవుతాయన్నారు. పునరావాస చట్టం ప్రకారం ఆయా గ్రామాలకు రావలసిన బడి, గుడి, ఇతర అన్ని సౌకర్యాలు కల్పించడంతో పాటు గ్రామపంచాయతీలు గానే కొనసాగించాలని వారు డిమాండ్ చేశారు. తాను కాంగ్రెస్ పార్టీకి పేటెంట్ కార్యకర్తలమని, అలా అని ప్రభుత్వాన్ని ప్రశ్నించకుండా ఊరుకోమని, కానీ ప్రభుత్వానికి అప్రతిష్ట పాలు చేసే విధంగా కార్యక్రమాలు చేయమన్నారు. ప్రజలను రెచ్చ గొట్టి రాజకీయాలు చేసేది రాజకీయ పార్టీలు మాత్రమే కాని తమలాంటి నిస్వార్థులు కారన్నారు. వాస్తవాలు నిర్వాసితులకు తెలియాలని, ప్రత్యేకంగ యువత మేల్కొనడానికి, హక్కుల సాధన కొరకు పోరాడుతున్నమన్నారు. మున్సిపల్ లో కలపడం వలన




ఉపాధి పొందే వారు కేవలం కౌన్సిలర్ మాత్రమే కానీ కొన్ని వేల మందికి ఉపాధి హామీ కార్డ్ లేకుండా పోతుందని, ఇంటిపన్ను తో మొదలయ్యే పన్నుల పోటు ఎలాంటి ఉపాధి లేని కుటుంబాలకు గుదిబండగా మారకుండా చూడాలని కోరుతున్నామన్నారు.పునరావాస గ్రామాలకు న్యాయం జరిగే వరకు పోరాడుతూనే ఉంటామన్నారు. .

# హుజూరాబాద్ జిల్లా సాధనకు గళమెత్తిన ప్రజలు

**ఒక్కరోజు రిలే నిరాహారదీక్షతో ప్రభుత్వానికి హెచ్చరిక**
**జిల్లా ఏర్పాటు ఆలస్యం అయితే అభివృద్ధి స్తంభన అనివార్యం**

**సామాన్యుడి అస్త్రం హుజురాబాద్ :** ఏళ్ల తరబడి కొనసాగుతున్న హుజూరాబాద్ జిల్లా డిమాండ్ మరోసారి ఉద్ధృతమైంది. హుజూరాబాద్‌ను జిల్లా కేంద్రంగా ప్రకటించాలని కోరుతూ హుజూరాబాద్ జిల్లా సాధన కమిటీ ఆధ్వర్యంలో శనివారం అంబేద్కర్ చౌరస్తా వద్ద ఒకరోజు రిలే నిరాహారదీక్ష చేపట్టారు. వివిధ వర్గాల ప్రజలు, ఉద్యోగ సంఘాలు, సామాజిక కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉద్యమానికి మద్దతు తెలిపారు. ద్రావిడ సాంస్కృతిక కళామండలి అధ్యక్షులు రామంచ భరత్, కోరపెల్లి మాజీ సర్పంచ్ బోయిని సమ్మయ్య దీక్షలో పాల్గొని మాట్లాడుతూ 2016 నుంచే హుజూరాబాద్ కేంద్రంగా జిల్లాను ఏర్పాటు చేయాలని ప్రజలు పలు మార్లు ఆందోళనలు నిర్వహిస్తున్నప్పటికీ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. హుజూరాబాద్‌ను జిల్లా కేంద్రంగా ప్రకటించకపోవడం వల్ల అభివృద్ధి కార్యక్రమాలు నిలిచిపోయాయని, ప్రభుత్వ కార్యాలయాల కోసం ప్రజలు దూర ప్రాంతాలకు తిరగాల్సిన పరిస్థితి నెలకొన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. 17 మండలాలతో జిల్లా సాధ్యమే రాష్ట్ర ప్రభుత్వం జిల్లాల పునర్విభజనను శాస్త్రీయంగా చేపడతామని ప్రకటించిన నేపథ్యంలో హుజూరాబాద్‌కు అన్ని అర్హతలు ఉన్నాయని నాయకులు స్పష్టం చేశారు. హుజూరాబాద్, జమ్మికుంట, కమలాపూర్, ఎల్కాతుర్తి, భీమదేవరపల్లి, హుస్నాబాద్, సైదాపూర్, శంకరపట్నం, వీణవంక, ఇల్లందకుంట, చిగురుమామిడి, అక్కన్నపేట మండలాలతో పాటు కొత్తగా ఏర్పాటవుతున్న వావిలాల, చల్లూర్, చెల్పూర్, గొడిశాల, శనిగరం మండలాలను కలుపుకుంటే పరిపాలనాపరంగా పూర్తి స్థాయి జిల్లాగా నిలబడగలదని వివరించారు. హుజూరాబాద్‌కు రవాణా, వాణిజ్య, విద్య, వైద్య సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని, భౌగోళికంగా కూడా మధ్య ప్రాంతంగా ఉండటంతో జిల్లా కేంద్రంగా ప్రకటించడం సబబని పేర్కొన్నారు. ప్రజల ఆకాంక్షను గౌరవించాలి ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు ఈ అంశాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి హుజూరాబాద్ జిల్లా ఏర్పాటుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. జిల్లాల పునర్విభజనలో రాజకీయ ప్రయోజనాలకన్నా ప్రజల అవసరాలను ప్రాముఖ్యంగా పరిగణించాలని కోరారు. పెద్ద ఎత్తున మద్దతు ఈ కార్యక్రమంలో హుజూరాబాద్





జిల్లా సాధన జేఏసీ, ఎస్సీ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ బండ శ్రీనివాస్, డీటీఎఫ్ నాయకులు ఈశ్వర్ రెడ్డి, పీజీహెచ్‌ఎం వేల్పుల రత్నం, భీమోజు సదానందం, కన్వీనర్ పొడిచెట్టి వెంకటరాజం, ముక్కెర రాజు, తునికి సమ్మయ్య, వేల్పుల ప్రభాకర్, రామ్ రాజేశ్వర్, ఆర్టీసీ రవీందర్, పులి జగన్నాథం, మాజీ ఎంపీపీ వెంకటరాజం తదితరులు పాల్గొన్నారు. ఉద్యోగ సంఘాలు, ప్రజా సంఘాలు, రిటైర్డ్ ఉద్యోగ సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరై జిల్లా డిమాండ్‌కు మద్దతు తెలిపారు. ఉద్యమం మరింత ఉధృతం చేసే హెచ్చరిక ప్రభుత్వం వెంటనే స్పందించి హుజూరాబాద్‌ను జిల్లా కేంద్రంగా ప్రకటించకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని జిల్లా సాధన కమిటీ నేతలు హెచ్చరించారు. అవసరమైతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని స్పష్టం చేశారు

# జమ్మికుంట 22 వార్డు కౌన్సిలర్ బరిలో విద్యావంతురాలు గుల్లి అభిలాష.

**కార్మికుడి కడుపులో పుట్టి తాను పుట్టి పెరిగిన వాడను**
**అభివృద్ధి చేయడమే లక్ష్యంగా బరిలోకి అభిలాష .**
**ఒక విద్యావంతురాలిగా నిరుపేద కుటీరంభంలో పుట్టిన**
**దళిత అడాబిడ్డగా వస్తున్న ఆశీర్వదించండి .**
**నా దళితవాడ లోని నిరుపేదకుటుంబల సమస్యలు**
**ఏందో పూర్తి అవగాహనా వున్నా బిడ్డగా వస్తున్న .**
**ఒక్కసారి ఆదరించి ఆశీర్వదించండి జమ్మికుంట**
**పట్టణంలోనే అంబెద్కర్ కాలనీ ఒక గొప్ప అభివృద్ధి**
**కలిగిన వార్డుగా చేసి చూపిస్త .**
**వార్డు అభివృద్ధి విషయంలో వెనుకకు తగ్గే ప్రసక్తే**
**లేకుండా ఎదురించి కోట్లాడే బిడ్డగా ప్రశ్నించే గొంతుక**
**నై వార్డును అభివృద్ధి చేస్తా .**
**ఆశీర్వదిస్తారని మీ ఆడబిడ్డగా విద్యావంతురాలుగా ప్రజా**
**సమస్యలపైనా అవగాహనున్న బిడ్డగా వస్తున్న గుల్లి**
**అభిలాష**

**సామాన్యుడి అస్త్రం జమ్మికుంట :** రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో జమ్మికుంట పట్టణంలోని 22వ వార్డు నుండి కౌన్సిలర్ అభ్యర్థిగా బరిలో ఉంటున్నానని వార్డు ప్రజలు ఆశీర్వదించి ఒక విద్యావంతురాలు నైన నాకు ప్రజా సమస్యలపైనా మరియు మన వార్డు అభివృద్ధి విషయంలో పూర్తి అవగాహనా వున్నా బిడ్డగా నాకు అవకాశం కల్పిస్తే జమ్మికుంట పట్టణంలోనే ఆదర్శవంతమైన వార్డుగా చేసి చూపిస్త . మన 22 వార్డులో వర్షాకాలం వస్తే వార్డులో ఎదురయే సమస్యలకు పూర్తి శాశ్వత పరిస్కారాన్ని చేసి చూపిస్త నని మరియు గత కొన్ని సంవత్సరాలుగా నిర్మాణం జరగకుండా వున్నా మన అంబెడ్కర్ భవనాన్ని పూర్తి చేస్తా , సిటీకేబుల్ లైన్ మరియు నాయిని చెరువుకు పోయే కూడలిలో సెంట్రల్ లైటింగ్ తో కూడిన సర్కిల్ లను ఏర్పాటు చేస్తానని వార్డులో డ్రైనేజ్ సమస్యలు మరియు పారిశుధ్య సమస్యలను పరిష్కరిస్తానని ఒక ప్రకటనలో తెలిపారు . కుల మతాలకు అతీతంగా ప్రజా సేవె లక్ష్యంగా బరిలో నిలిచి వార్డు ప్రజల ఆశీర్వాదంతో గెలిస్తే మీ ఇంటి బిడ్డగా ప్రతి అవ్వకు ఒక బిడ్డగా అన్నలకు



చెల్లెగా తమ్ముళ్లకు ఒక అక్కగా ఒక నాయకురాలిగా కాకుండా ఒక సేవకురాలిగా మీ అందరి చేతులలో మీ కళ్ళముందు పెరిగిన బిడ్డగా పని చేస్తానని నా వార్డు ప్రజల పూర్తి ఆశీర్వాదంతో గెలుస్తానని ధీమా వ్యక్తం చేసారు . రిజర్వేషన్ అనుకూలిస్తే బరిలో ఉంటానని పైసలకు ప్రలోభాలకు లొంగకుండా నాయకురాలిగా ఒక సేవకురాలిగా ప్రతి నిమిషం ప్రజలకు అందుబాటులోవుండి సేవచేస్తానని మీరందరు నన్ను ఆశీర్వదించి గెలిపించి మీ అందరి సేవచేసుకునే భాగ్యాన్ని ఇవ్వాలని కోరారు .

## రాజరాజేశ్వరి వృద్ధాశ్రమంలో పండ్లు మరియు బ్రెడ్ పంపిణి

**తీన్మార్ మల్లన్న పుట్టినరోజు సందర్భంగా**



**సామాన్యుడి అస్త్రం జనగామ** జనగాం జిల్లా లింగాల గణపురం తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఆధ్వర్యంలో జనగామలోని రాజరాజేశ్వరి వృద్ధాశ్రమంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకోవడం జరిగింది అనంతరం ఈ కార్యక్రమంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ జనగాం జిల్లా కార్యదర్శి చిర్ర వీరస్వామి మాట్లాడుతూ మల్లన్న ఆరోగ్యంతో సంతోషంగా ఉండాలని కోరుకుంటూ, రాబోయే రోజుల్లో ముఖ్యమంత్రి అవ్వాలని పేదవారి బతుకులు మార్చాలని ఆశిస్తున్నామని, నిరుద్యోగ యువత కోసం అనునిత్యం తపన పడే మల్లన్నగారు ఎన్నో అక్రమ కేసులను ఎదుర్కొని ఎమ్మెల్సీ గా ఎన్నికై ప్రజలకోసం తన గళం గట్టిగా విప్పుతున్నాడని, మల్లన్న నాయకత్వాన్ని ప్రజలు బలపర్చాలని అయన అన్నారు కార్యక్రమం లో లింగాలఘణపురం పార్టీ అధ్యక్షులు శాడ నరేష్, ప్రధాన కార్యదర్శి ఆకుల నర్సిములు, కేమిడి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

## కుమ్మరి సంఘం సర్వసభ్య సమావేశంలో నూతన కార్యవర్గమును ఎన్నుకోవడం జరిగింది



**సామాన్యుడి అస్త్రం జనగామ** జనగామ పట్టణ స్థానిక కుమ్మరి సంఘం సర్వసభ్య సమావేశంలో నూతన కార్యవర్గమును ఎన్నుకోవడం జరిగింది. గౌరవ అధ్యక్షులుగా తాడూరు కేశవులు అధ్యక్షులుగా నిడిగొండ కృష్ణ ప్రధాన కార్యదర్శిగా పాల బిందల రమేష్ కోశాధికారిగా కొర్నపాక సత్య కుమార్ ఉపాధ్యక్షులుగా శ్రీ నిడిగొండ విజయకుమార్ సహాయ కార్యదర్శిగా పాల బిందల రాజు గౌరవ సలహాదారులుగా నిడిగొండ రాములు మరియు శ్రీనిడిగొండముత్యాలు మరియు ఇతర కార్యవర్గం ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. కార్యవర్గ సభ్యులను సభ్యులందరూ అభినందించడం జరిగింది. అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ కుమ్మరి కులస్తుల అభివృద్ధికి పాటుపడతామని హామీ ఇవ్వడం జరిగింది.

## బీసీ జెఎసి ఆధ్వర్యంలో సర్పంచుల సన్మాన సభను జయప్రదం చేద్దాం

**కల్నల్ డాక్టర్ బిక్షపతి, గౌరవ అధ్యక్షులు జనగామ జిల్లా బీసీ జెఎసి**



**సామాన్యుడి అస్త్రం జనగామ** జనగామ జిల్లా కేంద్రంలో బీసీ జెఎసి ఆధ్వర్యంలో జనగామ జిల్లాలో నూతనంగా గెలిచిన బీసీ ఎస్సీ ఎస్టీ సర్పంచ్ ఉప సర్పంచ్ లను సన్మానిచే కార్యక్రమం నిర్వహిస్తున్న సందర్భంగా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరనీ బీసీ జెఎసి గౌరవ అధ్యక్షులు కల్నల్ డాక్టర్ బిక్షపతి తెలిపారు. ఈ సందర్భంగా బీసీ జెఎసి నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మొదటి సారి జనగామ జిల్లా బీసీ జెఎసి ఆధ్వర్యంలో చేస్తున్న సభ కావున జనగామ బిసి ఎస్సి ఎస్టి సర్పంచ్ ఉప సర్పంచ్ లు అందరూ పాల్గొనాలని బీసీ జెఎసి పిలుపునిచ్చింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, ఎంపి ఆర్ . కృష్ణయ్య మంద కృష్ణ మాదిగ బీర్ల ఐలయ్య, ప్రభుత్వ విప్ ,పొన్నాల లక్ష్మయ్య ,బీసీ రాష్ట్ర నేత హాజరు కానున్నారు కావున పెద్ద ఎత్తున పాల్గొనాలనీ తెలిపారు. కార్యక్రమంలో స్టీరింగ్ కమిటీ కన్వీనర్లు జాయ మల్లేష్, మంగళంపల్లి రాజు, పండగ హరీష్, కట్ల సదానందం, పాశం శ్రీశైలం, కుమార్ యాదవ్ , ప్రశాంత్ యాదవ్, దిగోజు సాంబచారి, లింగాల ఘనపురం మండలం అధ్యక్షులు చౌదరిపల్లి శేఖర్, గంగా భవాని, నల్ల రాహుల్, చిర్రా వీరస్వామి, మామిండ్ల అంజన్న షాడ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## కొంతిలి గ్రామంలో సంక్రాంతి సంబరాలు అంబరాన్ని తాకాయి

**సవడి ప్రాంగణం వేదికగా గిరిజన సంప్రదాయ నృత్యాల సందడిలి**



**సామాన్యుడి అస్త్రం అల్లూరి:** హుకుంపేట మండలంలోని కొంతిలి గ్రామంలో మకర సంక్రాంతి పండుగను గ్రామస్తులు అత్యంత ఘనంగా, ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు. ఉపాధి నిమిత్తం పట్టణాలు, ఇతర ప్రాంతాలకు వెళ్లిన గ్రామస్తులంతా సంక్రాంతి పండుగను పురస్కరించుకుని స్వగ్రామానికి చేరుకోవడంతో కొంతిలి గ్రామం వారం రోజుల పాటు పండగ కళతో కళకళలాడింది. పండుగ సందర్భంగా గ్రామంలోని ప్రతి వీధి పండగ శోభను సంతరించుకుంది. సంప్రదాయ పద్ధతుల్లో గంగిరెద్దుల సందడి, ఇంటింటా భోగి మంటలు, హరిదాసుల కీర్తనలు గ్రామ సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పట్టాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా గ్రామంలోని సవడి ప్రాంగణం సాంస్కృతిక వేదికగా మారింది. గిరిజన సంప్రదాయానికి ప్రతీక అయిన దింసా నృత్యాలు, ఇతర సాంప్రదాయ నృత్యాలు గ్రామస్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. చిన్నాపెద్దా తేడా లేకుండా పెద్ద సంఖ్యలో గ్రామస్తులు ఈ కార్యక్రమాల్లో పాల్గొని ఉత్సవాలకు మరింత శోభను చేకూర్చారు. పూర్వీకుల నుంచి వచ్చిన సంప్రదాయాలను కాపాడుకుంటూనే, నూతన తరానికి గిరిజన సంస్కృతి గొప్పతనాన్ని తెలియజేసేలా ఈ కార్యక్రమాలు నిర్వహించడంపై గ్రామ పెద్దలు హర్షం వ్యక్తం చేశారు. ఇలాంటి సాంస్కృతిక ఉత్సవాలు గ్రామ ఐక్యతను మరింత బలోపేతం చేస్తాయని వారు అభిప్రాయపడ్డారు. మొత్తంగా కొంతిలి గ్రామంలో నిర్వహించిన సంక్రాంతి ఉత్సవాలు సంప్రదాయం, సంస్కృతి, ఆనందం మేళవింపుగా నిలిచి, గ్రామాన్ని పండగ సందడితో నింపాయని గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు.

